విలేకరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా అన్నమయ్య జిల్లా కేంద్రంగా ప్రచురితమవుతున్న

కలం మనస్సాక్షి

దినపత్రికలో పనిచేయుటకు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను.


సెల్ : 9550010210

APTEL/25/A2959

కలం మనస్సాక్షి

తెలుగు దినపత్రిక


KALAM MANASSAKSHI TELUGU DAILY



ప్రచురణ: అన్నమయ్య / కడప | ఎడిటర్ : యు. జమాల్లుల్లా | సంపుటి: 2 | సంచిక : 30 | బుధవారం 4 నవంబరు 2026 | పేజీలు: 4/ | వెల. రూ. 4/-

ఏపీ పురపోరు...

క్లీన్ స్వీప్ దిశగా కూటమి..



- పురపోరులో కూటమి పార్టీల జోరు
- 13 కార్పొరేషన్లలో 12 చోట్ల కూటమి ఆధిక్యం
- 87 మున్సిపాలిటీల్లో 60 కైవసం

అమరావతి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి ప్రభంజనం సృష్టిస్తోంది. మంగళవారం జరుగుతున్న ఓట్ల లెక్కింపులో దాదాపు అన్ని కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో కూటమి అభ్యర్థులు విజయపథంలో దూసుకెళుతున్నారు. ఈ ఫలితాలు వైసీపీకి కోలుకోలేని దెబ్బగా మారాయి. రాష్ట్రవ్యాప్తంగా ఫలితాలు దాదాపు ఏకపక్షంగా వెలువడుతున్నాయి. ఈ సాయంత్రానికి కూటమి 13 కార్పొరేషన్లలో 12 చోట్ల ఆధిక్యంలో ఉండగా.. 87 మున్సిపాలిటీల్లో 60 స్థానాల్లో విజయబావుటా గురవేసింది.ప్రధాన నగరపాలక సంస్థలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కడప, మచిలీపట్నంలలో కూటమి మేయర్ అభ్యర్థులు స్పష్టమైన ఆధిక్యంతో కొనసాగుతున్నారు. ఇప్పటికే తిరుపతి మేయర్ అభ్యర్థిగా టీడీపీకి చెందిన మన్నెం శ్రీనివాస ప్రసాద్, చిత్తూరులో కఠారి హేమలత, గుంటూరులో కోవెల మూడి లక్ష్మీ అపర్ణ గెలుపు ఖాయమైంది. విశాఖ మేయర్ స్థానంలో టీడీపీ అభ్యర్థి ముక్కా శ్రావణి 2 లక్షల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు.మున్సిపాలిటీల విషయానికొస్తే కూటమి జోరుకు అడ్డుకట్టే లేకుండా పోయింది. ఈ ఎన్నికల్లో అతిపెద్ద సంచలనం ఏమిటంటే, వైసీపీ అధినేత సొంత నియోజకవర్గమైన పులివెందుల మున్సిపాలి టీని సైతం టీడీపీ కైవసం చేసుకుంది. రాష్ట్రవ్యాప్తంగా టీడీపీ అభ్యర్థు లు నర్సీపట్నం, పాలకొండ, జగ్గయ్యపేట, తాడిపత్రి, ప్రొద్దుటూరు, పుంగనూరు, పలమనేరు వంటి కీలక మున్సిపాలిటీ లలో విజయం సాధించారు. మిత్రపక్షాలైన జనసేన తెనాలి, నర్సాపురం, సామర్లకో ట, మదకశిరలలో, బీజేపీ గూడూరు, యర్ర గుంట్ల, ఎలమంచిలి లో గెలుపొందాయి.వెలువడిన ఫలితాల ప్రకారం, వైసీపీ కేవలం నందికొట్కూరు మున్సిపాలిటీలో మాత్రమే విజయం సాధించి నామ మాత్రంగా మిగిలింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఇంకా కొనసాగు తున్నప్పటికీ, ఫలితాల సరళి స్పష్టంగా కనిపిస్తోంది. ఈ గెలుపు పట్టణ ప్రాంతాల్లో అధికార కూటమికి ఉన్న బలమైన ప్రజామోదాన్ని స్పష్టం చేస్తోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

కంగ్రాట్స్ చంద్రబాబు టీమ్!: జగన్

- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై స్పందించిన వైసీపీ అధినేత జగన్
- చంద్రబాబు, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్ అంటూ వ్యంగ్యం
- ఇవి ఎన్నికలు కాదని, ఏకపక్షంగా జరిగిన సెలక్షన్లని ఆరోపణ
- నామినేషన్ల నుంచి కౌంటింగ్ వరకు ప్రక్రియను హైజాక్ చేశారని విమర్శ
- ఎన్నికల సంస్కరణల ఆవశ్యకత స్పష్టమైందని వ్యాఖ్య



అమరావతి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న వేళ, వైసీపీ అధినేత జగన్ సోషల్ మీడియా వేదికగా ఘాటుగా స్పందిం చారు. ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా జరిగిందని ఆరోపిస్తూ, ఇవి ఎలక్షన్లు కావని, సెలెక్షన్లు అని ఆయన వ్యంగ్యం ప్రదర్శించారు. చంద్రబాబు, పోలీసులు, రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ఉద్దేశించి జగన్ వ్యంగ్యంగా అభినందనలు తెలిపారు. "ప్రతిపక్షానికి పోటీ చేసే అవకాశమే ఇవ్వకుండా ఎన్నికల్లో అద్భుతంగా ఎలా గెలవచ్చో నిరూపించినందుకు చంద్రబాబు టీమ్, పోలీసులు, ఎస్ఈసీకి కంగ్రాట్స్!" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.నామినేషన్ల దగ్గరి నుంచి మొదలుకొని స్ట్రూటినీ, నామినేషన్ల ఉపసంహరణ, పోలింగ్ ఏజెంట్ల నియామకం, పోలింగ్ సరళి, పోలింగ్ శాతం, చివరకు కౌంటింగ్ వరకు ప్రతీ దశను అధికార పక్షం హైజాక్ చేసిందని జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. అభ్యర్థులను ప్రజలు ఎన్నుకోలేదని, అధికార పార్టీయే వారిని సెలెక్ట్ చేసిందని ఎద్దేవా చేశారు.ఈ పరిణామాల నేపథ్యంలో దేశంలో ఎన్నికల సంస్కరణలు ఎంత అవసరమో స్పష్టమవుతోందని జగన్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రవ్యాప్తం గా వెలువడుతున్న మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి భారీ విజయం దిశగా దూసుకెళుతుండగా, వైసీపీ అనేకచోట్ల పరాజయం పాలవుతున్న నేపథ్యంలో జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

అమెరికాలో మొదలైన మధ్యంతర ఎన్నికల పోలింగ్

- అమెరికాలో కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభం
- ప్రతినిధుల సభలోని 435, సెనెట్‌లోని 35 స్థానాలకు ఓటింగ్
- అధ్యక్షుడు ట్రంప్ రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఎన్నికలు
- గెలిస్తే ట్రంప్ నిర్ణయాలను అడ్డుకుంటామంటున్న డెమోక్రాట్లు
- భారత కాలమానం ప్రకారం బుధవారం ఉదయం నుంచి ఫలితాల వెల్లడి



అమెరికా: అమెరికా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించనున్న కీలకమైన మధ్యంతర ఎన్నికల పోలింగ్ ప్రారంభమైంది. అధ్యక్షు డు డొనాల్డ్ ట్రంప్ (రిపబ్లికన్ పార్టీ) రెండేళ్ల పాలనకు ప్రజా తీర్పుగా భావిస్తున్న ఈ ఎన్నికల ప్రక్రియ మంగళవారం ఉదయం (అమెరికా కాలమానం ప్రకారం) మొదలైంది. న్యూయార్క్, న్యూజెర్సీ, వర్జీనియా, కనెక్టికట్ సహా పలు తూర్పు తీర రాష్ట్రాల్లో స్థానిక కాలమానం ప్రకా రం ఉదయం 6 గంటలకు పోలింగ్ మొదలవగా, ఓటు వేసేందుకు ప్రజలు ఉదయాన్నే పోలింగ్ కేంద్రా ల వద్ద బారులు తీరారు.ఈ ఎన్నికల్లో ప్రతినిధుల సభలోని మొత్తం 435 స్థానాలతో పాటు, సెనెట్‌లోని 100 స్థానాలకు గాను 35 సీట్లకు పోలింగ్ జరుగుతోంది. వీటితో పాటు 36 రాష్ట్రాల గవర్నర్ పదవులకు కూడా ఎన్నికలు నిర్వహిస్తు న్నారు. దేశవ్యాప్తంగా సుమారు 21 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించు కోనున్నారు. రికార్డు స్థాయిలో ఇప్పటికే 5.9 కోట్ల మంది ముందస్తు ఓటింగ్ (Early Voting) లేదా మెయిల్-ఇన్ బ్యాలెట్ల ద్వారా తమ ఓటు హక్కును వినియోగించు కోవడం ఈ ఎన్నికల పై ప్రజల్లో ఉన్న ఆసక్తిని తెలియ జేస్తోంది. అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టి రెండేళ్లు పూర్తయి న నేపథ్యంలో, ఆయన పాలనకు ఈ ఎన్నికలను ఒక రెఫరెండంగా పరిగణిస్తున్నారు. ద్రవ్యోల్బణం, పెరుగుతున్న జీవన వ్యయం, సరిహద్దు భద్రత, అక్రమ వలసలు, వాణిజ్య సుంకాల వంటి అంశాలు ఓటర్లను ప్రధానంగా ప్రభావితం చేస్తున్నాయి. అత్యధిక సర్వేల ప్రకారం ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లకే విజయావకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంచనాలు వెలువడుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్‌లోని రెండు సభల్లో (ప్రతి నిధుల సభ, సెనెట్) రిపబ్లికన్లకు స్వల్ప మెజార్టీ ఉంది. ఈ ఎన్నికల్లో డెమోక్రాట్లు కనీసం ఒక్క సభలో నైనా ఆధిపత్యం సాధిస్తే, అధ్యక్షుడు ట్రంప్ విధాన పరమైన నిర్ణయా లకు, చట్టాల ఆమోదానికి అడ్డంకు లు సృష్టించే అవకాశం లభిస్తుంది. అయితే, డెమోక్రాట్లు గెలిస్తే, వారు ప్రతిపా దించే ప్రతి బిల్లును తన వీటో అధి కారంతో అడ్డుకుంటానని ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. టెక్సాస్, మిచిగాన్, ఐయోవా వంటి కీలక రాష్ట్రాల్లో సెనెట్ స్థానాలకు తీవ్రమై న పోటీ నెలకొంది. పోలింగ్ ముగిసిన వెంటనే ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభమవుతుంది. భారత కాలమానం ప్రకారం బుధవారం (నవంబరు 4) తెల్లవారుజాము 5.30 గంటల నుంచి ప్రాథమిక ఫలితాలు వెలువడనున్నాయి. అయితే, భారీ సంఖ్యలో ఉన్న మెయిల్-ఇన్ బ్యాలెట్ల లెక్కింపు కారణంగా తుది ఫలితాలపై పూర్తి స్పష్టత రావడానికి కొన్ని రోజుల సమయం పట్టవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఇది సంబరాలకు కాదు, సేవకు సమయం
పురపాలిక తీర్పుపై నారా లోకేశ్



- పురపాలిక తీర్పును వినయంతో స్వీకరిస్తున్నామని తెలిపిన మంత్రి లోకేశ్
- గత రెండున్నరేళ్ల సుపరిపాలనకు ప్రజలిచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమన్న లోకేశ్
- గెలుపొందిన టీడీపీ, జనసేన, బీజేపీ అభ్యర్థులకు అభినందనలు
- అహంకారానికి తావులేదని, పార్టీలకతీతంగా అందరికీ సేవ చేస్తామని స్పష్టీకరణ

అమరావతి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : పురపాలిక ఎన్నికల ఫలితాలు సంబరాలు చేసుకోవడానికి కాదని, ప్రజలకు మరింత సేవ చేసేందుకు లభించిన అవకాశమని రాష్ట్ర మంత్రి, టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ లో కూటమి ప్రభంజనం సృష్టిస్తున్న నేపథ్యంలో, ప్రజా తీర్పును తమ ప్రభుత్వం ఎంతో వినయంతో స్వీకరిస్తోందని, ఈ గెలుపు పట్ల తాము పొంగిపోవడం లేదని ఆయన పేర్కొన్నారు. పురపాలిక ఎన్నికల ఫలితాల ట్రెండ్ పై ఆయన సోషల్ మీడియా వేదికగా స్పందించారు. గత రెండున్నరేళ్లుగా రాష్ట్రంలో కొనసాగుతున్న సుపరిపాలనకు ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమే ఈ విజయమని లోకేశ్ అభివర్ణించారు. ఈ విజయం కోసం సమష్టిగా కృషి చేసిన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. కూటమి తరఫున గెలుపొందిన అభ్యర్థులం దరికీ హృదయపూర్వక అభినం దనలు తెలియజేశారు. "ఎన్నికలు ముగి శాయి. ఇక మా ఏకైక లక్ష్యం సేవ మాత్రమే. పార్టీలకు అతీతంగా ప్రతి పౌరుడికి సేవ చేస్తాం. ఇక్కడ అహంకారానికి ఎలాంటి తావులేదు" అని లోకేశ్ స్పష్టం చేశారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడమే తమ అసలైన బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. వారి ఆకాంక్షలను నెరవేర్చేందుకు గతంలో కంటే మరింత కష్టపడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా తీర్పు తమపై మరింత బాధ్యతను పెంచిందని, దానిని నిబద్ధతతో నెరవేరుస్తామని లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

మరో వాణిజ్య నౌకపై దాడి..
భారతీయుడి మృతి.. వెంటనే దాడులు ఆపాలన్న భారత్




- ఒమన్ తీరంలో భారతీయ నౌకపై దాడి
- 14 మంది సిబ్బందిలో ఒకరి మృతి
- 13 మందిని రక్షించిన ఒమన్ కోస్ట్‌గార్డ్
- మృతుడు గుజరాత్‌కు చెందిన గంధర్ అజీజ్
- వాణిజ్య నౌకలపై దాడులు ఆపాలని భారత్ పిలుపు

2 లో

హెచ్‌పీసీఎల్‌లో భారీ అగ్నిప్రమాదం..
ఉలిక్కిపడిన విశాఖ నగరం

- ఎగసిపడిన మంటలు, దట్టంగా అలముకున్న పొగ
- భయాందోళనలతో పరుగులు తీసిన స్థానికులు
- రిఫైనరీలో పేలుడు సంభవించిందన్న అనుమానాలు
- పరిస్థితిని సమీక్షిస్తున్న సేఫ్టీ వింగ్ సిబ్బంది



విశాఖనవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : విశాఖపట్నంలోని హిందు స్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (హెచ్‌పీసీఎల్) రిఫైనరీలో సోమవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. రిఫైనరీ ప్రాంగణం నుండి ఒక్కసారిగా మంటలు ఎగసిపడటంతో ఆ ప్రాంతమంతా దట్టమైన నల్లటి పొగ అలుముకుంది. ఈ ఘటనతో నగరంలో ఒక్కసారిగా కలకలం రేగింది. ఎగసిపడు తున్న అగ్నికీలలను, దట్టమైన పొగను చూసి సమీప ప్రాంతాల

మిగతా 2లో...

ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సెక్షన్ 163 అమలు

- పోలింగ్ కేంద్రాల పరిధిలో 500 మీటర్లు..
- కౌంటింగ్ కేంద్రాల చుట్టూ 2 కిలోమీటర్ల వరకు నిషేధాజ్ఞలు

మదనపల్లి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లాలో రెండో విడత ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించడంతో పాటు శాంతిభద్రతలను కాపాడేందుకు జిల్లా వ్యాప్తంగా నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మేజిస్ట్రేట్ నిశాంత్ కుమార్ తెలిపారు. భారతీయ నాగరిక సురక్షా సంహిత (దీచీూూ) 2023లోని సెక్షన్ 163 ప్రకారం ఈ ఉత్తర్వులు జారీ చేసినట్లు వెల్లడించారు. ఈ ఉత్తర్వుల ప్రకారం నవంబర్ 5న పోలింగ్ జరిగే నేపథ్యంలో ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 6వ తేదీ ఉదయం 6 గంటల వరకు ప్రతి పోలింగ్ కేంద్రం పరిధిలో 500 మీటర్ల వరకు ఐదుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది గుమిగూడడం, బహిరంగ సభలు, ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించడం, గుంపులుగా సంచరించడం నిషేధించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నవంబర్ 7న జరిగే ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన సందర్భంగా ఉదయం 6 గంటల నుంచి నవంబర్ 8వ తేదీ ఉదయం 6 గంటల వరకు కౌంటింగ్ కేంద్రాల చుట్టూ రెండు కిలోమీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం మూడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. మదనపల్లి డివిజన్‌కు సంబంధించి వలసపల్లిలోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, పీలేరు డివిజన్‌కు ఎస్‌జీ డిగ్రీ కళాశాల, రాయచోటి డివిజన్‌కు మాసాపేటలోని పాత జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కార్యాలయాన్ని కౌంటింగ్ కేంద్రాలుగా కేటాయించినట్లు వివరించారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘించిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నియమావళిని, నిషేధాజ్ఞలను తప్పనిసరిగా పాటిస్తూ అధికారులకు సహకరించాలని కలెక్టర్ కోరారు.

హెచ్‌పీసీఎల్‌లో భారీ అగ్నిప్రమాదం.. ఉలిక్కిపడిన విశాఖ నగరం

(మొదటిపేజీ తరువాయి)

ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ప్రాణభయంతో ఇళ్ల నుండి బయటకు వచ్చి సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. సమాచారం అందిన వెంటనే హెచ్‌పీసీఎల్ అంతర్గత భద్రతా విభాగం (సేఫ్టీ వింగ్) సిబ్బంది యుద్ధప్రాతిపదికన ఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపులోకి తెచ్చే చర్యలు చేపట్టారు.రిఫైనరీలో ఏదైనా పేలుడు సంభవించిన కారణంగానే మంటలు చెలరేగి ఉండవచ్చని అధికారులు ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే, ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలు, జరిగిన ఆస్తి నష్టంపై స్పష్టత రావాల్సి ఉంది. ఈ ఘటనలో ప్రాణనష్టం జరిగినట్లు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం అందలేదు. అధికారులు ఈ ప్రమాదంపై పూర్తి స్థాయి దర్యాప్తు ప్రారంభించారు.

మరో వాణిజ్య నౌకపై దాడి..

ఒమన్: ఒమన్ తీరంలో భారతీయ సిబ్బందితో ప్రయాణిస్తున్న వాణిజ్య నౌకపై జరిగిన దాడిలో ఓ నావికుడు ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనపై భారత్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే సామాన్య నావికులపై దాడులు వెంటనే ఆపాలని మరోసారి స్పష్టం చేసింది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా చూడాలని కోరింది .భారత జెండాతో ప్రయాణిస్తున్న 'ఎంఎస్‌వీ అల్ జుసుఫీ' అనే నౌక సోమవారం ఒమన్ తీరంలో లిమా ప్రాంతం సమీపంలో ప్రయాణిస్తుండగా దాడికి గురైంది. నౌకలో మొత్తం 14 మంది భారతీయులు ఉన్నారు. వారిలో 13 మందిని సురక్షితంగా రక్షించారు. మరో నావికుడు తీవ్రంగా గాయపడి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని గుజరాత్‌కు చెందిన గంధర్ నహీమ్ అజీజ్‌గా గుర్తించారు. నౌకను గుర్తుతెలియని వైమానిక వస్తువు ఢీకొట్టినట్లు కేంద్ర నౌకాయాన శాఖ మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. అయితే దాడికి సంబంధించిన మరిన్ని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో సమన్వయం చేసుకుంటోంది. ప్రాణాలతో బయటపడిన 13 మంది నావికులకు అవసరమైన సహాయం అందిస్తోంది. వారిని భారత్‌కు తీసుకొచ్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. మృతుడి భౌతికకాయాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియ కూడా కొనసాగుతోంది. ఒమన్ తీరంలో జరిగిన తాజా ఘటనతో అంతర్జాతీయ సముద్ర మార్గాల్లో నౌకల భద్రతపై ఆందోళనలు పెరిగాయి. ముఖ్యంగా హర్మూజ్ జలసంధి పరిసరాల్లో వాణిజ్య నౌకలపై దాడులు ఎక్కువవుతు న్నాయి. ఫిబ్రవరి 28 నుంచి ఇప్పటివరకు 120కి పైగా వాణిజ్య నౌకలు దాడులకు గురైనట్లు అంతర్జాతీయ సముద్ర సంస్థ, యూకే మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ గణాంకాలను ఉటంకిస్తూ నివేదికలు వెల్లడించాయి. అక్టోబర్‌లోనే 29 నౌకలపై దాడులు జరిగినట్లు సమాచారం. వాణిజ్య నౌకలు, వాటిలో పనిచేసే నావికులపై దాడులు జరగడం తీవ్ర ఆందోళనకరమని భారత్ పేర్కొంది. అంతర్జాతీయ జలాల్లో నౌకల రాకపోకలు, వాణిజ్యానికి ఎలాంటి ఆటంకాలు కలగకూడదని స్పష్టం చేసింది. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు, దౌత్యపరమైన ప్రయత్నాలు జరగాలని కోరింది. సముద్ర మార్గాల్లో శాంతి, భద్రత పునరుద్ధరణకు అన్ని దేశాలు కృషి చేయాలని భారత్ తన వైఖరిని మరోసారి స్పష్టం చేసింది.

తెనాలిలో జనసేన జయకేతనం

17,093 ఓట్ల మెజారిటీతో తోటకూర రమణారావు విజయం

తెనాలి నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : తెనాలి మున్సిపల్ చైర్మన్ ఎన్నిక ల్లో జనసేన అభ్యర్థి తోటకూర వెంకట రమణారావు ఘన విజయం సాధించారు. వైకాపా అభ్యర్థి మద్దాలి శేషాచలంపై 17,093 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందారు. కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన రమణారావు స్పష్టమైన ఆధిక్యంతో విజయం సాధించి మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకున్నారు. గెలుపు అనంతరం ఎన్నికల అధికారుల నుంచి డిక్లరేషన్ ఫారం అందుకున్నారు.తుది ఫలితాల ప్రకారం తోట కూర వెంకట రమణారావుకు 51,020 ఓట్లు లభించగా, వైకాపా అభ్యర్థి మద్దాలి శేషాచలానికి 33,927 ఓట్లు వచ్చాయి.


వాటర్ గ్రిడ్ పనులు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

మార్చి 2027 నాటికి ఓహెచ్ఎస్ఆర్ నిర్మాణాలు పూర్తి చేయాలి - కలెక్టర్ నిశాంత్ కుమార్



మదనపల్లె, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లాలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు పనుల పురోగతిపై మంగళవారం మదనపల్లె కలెక్టరేట్ నుంచి గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖ (ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టులో భాగంగా ఇప్పటికే ప్రారంభమైన పనుల ప్రస్తుత స్థితిగతులు, వివిధ దశల్లో కొనసాగుతున్న నిర్మాణాల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని ఆవాసాలకు నిరంతర తాగునీటి సరఫరా అందించేందుకు అవసరమైన ఓవర్‌హెడ్ సర్వీస్ రిజర్వాయర్ల (ఓహెచ్ఎస్ఆర్) నిర్మాణాలను 2027 మార్చి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇంకా ప్రారంభం కాని జీఎల్‌బీఆర్‌లు, ఓహెచ్‌బీఆర్‌లు, క్లియర్ వాటర్ సంపుల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు. ఈ పనుల పురోగతికి సంబంధించి స్పష్టమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారనే వివరాలతో కూడిన షెడ్యూల్‌ను నవంబర్ 10, 2026లోపు సమర్పించాలని స్పష్టం చేశారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు పూర్తయితే గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ట్యాంకర్ల ద్వారా నీటిని రవాణా చేయాల్సిన అవసరం తగ్గడంతో పాటు, నిర్వహణ వ్యయం కూడా తగ్గుతుందని తెలిపారు. ప్రాజెక్టు అమలులో వివిధ శాఖల మధ్య సమన్వయం కీలకమని పేర్కొంటూ, అవసరమైన అనుమతులు పొందడంలో లేదా ఇతర శాఖలకు సంబంధించిన సమస్యల పరిష్కారంలో జాప్యం జరగకుండా పరస్పర సమన్వయంతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో మదనపల్లె సబ్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డీఆర్ఈఓ కే. శ్రీధర్, రాయచోటి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ అండ్ ఎస్ శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో 10 కౌన్సిలర్ స్థానాలు కైవసం చేసుకున్న బీజేపీ



- జిల్లా కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు

రాయచోటి, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థులు 10 కౌన్సిలర్ స్థానాల్లో విజయం సాధించారు. ఈ సందర్భంగా విజయం సాధించిన అభ్యర్థులకు సంబంధిత అధికారులు నియామక పత్రాలు అందజేశారు. గెలుపొందిన అభ్యర్థులు తమకు అవకాశం కల్పించి ప్రోత్సహించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు శివగంగ రెడ్డి, డాక్టర్ పాలగిరి శ్రీనివాస్ కుమార్ రాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచుకుంటూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పులి నరేంద్ర కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కూటమి నాయకులు, కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగుతూ విజయం సాధించిన వార్డుల్లో ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన కౌన్సిలర్లకు సూచించారు. జిల్లావ్యాప్తంగా బీజేపీ అభ్యర్థుల విజయానికి సహకరించిన ప్రజలకు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రేపిన శివప్రసాద్, సంబేపల్లె మండల అధ్యక్షుడు సుంకర వెంకటేష్, పట్టణ ఉపాధ్యక్షుడు నరేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో పోలీసుల తనిఖీలు




రాయచోటి, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా సంబేపల్లె మండలం దేవపట్ల గ్రామం ఆవులవాండ్లపల్లెలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యుడు ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి నివాసంలో మంగళవారం పెద్ద సంఖ్యలో పోలీసులు చేరుకోవడం కలకలం రేపింది. ఒక్కసారిగా పోలీసులు ఇంటికి రావడంతో ఆయన కుటుంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, స్థానికులు ఆందోళనకు గురయ్యారని పార్టీ వర్గాలు తెలిపాయి. ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి సతీమణి ఆవుల నాగశ్రీలక్ష్మి సంబేపల్లె జడ్పీటీసీ అభ్యర్థిగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లేందుకు విష్ణువర్ధన్ రెడ్డి సిద్ధమవుతున్న సమయంలో పోలీసులు ఆయన నివాసానికి చేరుకున్నట్లు సమా చారం. ఈ సందర్భంగా తన కుటు ంబ సభ్యులు, పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెట్టకుండా తనను తీసుకెళ్లాలని ఆయన పోలీసులను కోరినట్లు పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఇంట్లోని బీరువాలను తెరిచేందుకు పోలీసులు ప్రయత్నించారని, ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలను పోలీస్ స్టేషన్‌కు తరలించారని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ ఘటనపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్పందిస్తూ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ప్రజల మద్దతుతో, ప్రజాభిమానంతో జర గాలి తప్ప పోలీసుల ద్వారా భయభ్రాంతులకు గురిచేసి రాజకీయ ప్రత్యర్థులను కట్టడి చేయడం సరికాదని వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచార సమయంలో నాయకుల నివాసాలకు పెద్ద సంఖ్యలో పోలీ సులు వెళ్లడం, కుటుంబ సభ్యులు, కార్యకర్తల్లో ఆందోళన కలిగించే చర్యలకు దారితీస్తోందని అన్నారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



కడప, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : కడప నగరంలోని వివిధ ప్రాంతాల్లో బియ్యం ట్రేడర్స్ దుకాణాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ స్టేట్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు టి. చైతన్య తనిఖీ చేశారు. బియ్యం నిల్వలు, విక్రయాలు, ధరల అమలులో నిబంధనలు పాటిస్తున్నారా లేదా అనే అంశాలను పరిశీలించారు. తనిఖీల సందర్భంగా వ్యాపారుల దుకాణాల్లో అందుబాటులో ఉన్న బియ్యం నిల్వల వివరాలు, కొనుగోలు, అమ్మకాల రికార్డులు, ధరల పట్టికలను పరిశీలించారు. బియ్యం నిల్వలు, విక్రయాల విషయంలో ఎలాంటి అక్రమాలకు పాల్పడకుండా నిబంధనల మేరకు వ్యాపారాలు నిర్వహించాలని వ్యాపారులకు సూచించారు. వినియోగదారులకు నాణ్యమైన బియ్యాన్ని ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే విక్రయించాలని, తూకాల్లో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ప్రతి దుకాణం వద్ద ప్రభుత్వం నిర్ణయించిన ధరలను తెలియజేసే సూచిక బోర్డును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధిక ధరలకు విక్రయించడం, అక్రమంగా బియ్యం నిల్వ చేయడం, తూకాల్లో మోసాలకు పాల్పడటం వంటి చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు నిత్యావసర వస్తువుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటమే ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని చైతన్య పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే వ్యాపారుల వివరాలను సంబంధిత అధికారులకు నివేదించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చూస్తామని తెలిపారు. వినియోగదారుల హక్కుల పరిరక్షణతో పాటు వ్యాపార లావాదేవీల్లో పారదర్శకత పాటించేందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

రాజంపేటలో చమర్తి వన్ మ్యాన్ షో...




రాజంపేట, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : రాజంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత తొలిసారిగా పురపాలక పీఠాన్ని టీడీపీ కైవసం చేసుకోవడంతో పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం నెలకొంది. టీడీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు నాయకత్వంలో పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయడం ఈ విజయానికి దోహదపడిందని నాయకులు పేర్కొన్నారు. మొత్తం 32 స్థానాలకు గాను కూటమి 26 స్థానాలను కైవసం చేసుకోగా, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగు స్థానాలకే పరిమితమైంది. బీజేపీ ఒకటి, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాల్లో విజయం సాధించారు. ఈ ఫలితాలతో రాజంపేట మున్సిపాలిటీలో కూటమికి స్పష్టమైన ఆధిక్యం లభించింది. ఎన్నికల్లో సాధించిన విజయంతో చమర్తి జగన్ మోహన్ రాజు పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఉత్సాహం నింపారు. ఈ సందర్భంగా రాజంపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని ఆయన భరోసా ఇచ్చారు.



దేవగుడిపల్లెలో మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి ఇంటింటి ప్రచారం

రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవగుడిపల్లెలో టీడీపీ నాయకుడు మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను, మహిళలను, యువతను కలుసుకుంటూ కూటమి అభ్యర్థికి మద్దతు కోరారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, చిన్నమండెం మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. చిన్నమండెం మండల సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభ్యర్థి ముందుకు సాగుతున్నారని తెలిపారు. మండల అభివృద్ధికి ప్రజల సహకారం అవసరమని పేర్కొంటూ ఓటర్లు తమ మద్దతు అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

మదనపల్లె మున్సిపాలిటీపై టీడీపీ జెండా.. 9,027 ఓట్ల మెజార్టీతో శ్రీరామ్ చినబాబు ఘన విజయం



మదనపల్లె, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : మదనపల్లె పురపాలక సంఘంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసింది. మున్సిపల్ చైర్మన్‌గా టీడీపీ అభ్యర్థి శ్రీరామ్ చినబాబు 9,027 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. మదనపల్లెలోని ఆదిత్య కళాశాల సమీపంలో నిర్వహించిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నూతనంగా ఎన్నికైన చైర్మన్ శ్రీరామ్ చినబాబును కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలు చూపుతున్న ఆదరణకు ఈ విజయం నిదర్శనమని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన విశ్వాసం ఎన్నికల ఫలితాల్లో ప్రతిబింబించిందని హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లె అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు. చైర్మన్‌గా ఎన్నికైన శ్రీరామ్ చినబాబుకు మంత్రులు మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

విజయమే లక్ష్యంగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ప్రచారం



పుల్లంపేట, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని పుల్లంపేట మండలంలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మండలవ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా టీడీపీ జడ్పీటీసీ అభ్యర్థి ముద్దా సుభాష్ రెడ్డి, రంగంపల్లి ఎంపీటీసీ అభ్యర్థి పీవీ రమణకు మద్దతుగా రంగంపల్లి ఎంపీటీసీ పరిధిలోని వడ్డేపల్లి, ఉప్పరపల్లి గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుంటూ కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్‌పై ఓటు వేసే విధానంపై ఓటర్లకు అవగాహన కల్పించారు. కూటమి బలపరిచిన అభ్యర్థులకు కేటాయించిన గుర్తులపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. గ్రామాల్లో ప్రతి గడపకు చేరుకుని ఎన్నికల ప్రచారాన్ని విస్తృతం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు సూచించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ఎమ్మెల్యేకు స్థానిక ప్రజల నుంచి స్పందన లభించిందని పార్టీ వర్గాలు తెలిపాయి. కూటమి అభ్యర్థుల గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేస్తున్నారు.

రాజంపేట పార్లమెంట్ పరిధిలో కూటమి విజయదుందుభి

"విజేతలకు సుగవాసి ప్రసాద్ బాబు అభినందనలు



రాజంపేట, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : రాజంపేట పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీల్లో కూటమి తరఫున పోటీ చేసి మున్సిపల్ చైర్మన్లుగా, కౌన్సిలర్లుగా విజయం సాధించిన అభ్యర్థులందరికీ రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాలివీడు మండలం జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజలు తమపై ఉంచిన నమ్మకాన్ని గౌరవిస్తూ, ఎన్నికల్లో సాధించిన విజయాన్ని బాధ్యతగా స్వీకరించి ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత తనిస్తూ స్థానిక ప్రాంతాల అభివృద్ధికి కృషి చేయాలని విజేతలకు సూచించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలనకు కూటమి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రజాసేవా స్ఫూర్తితో ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలన సాగుతోందని, మంత్రి నారా లోకేష్ యువ నాయకత్వంలో విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యత లభిస్తోందని తెలిపారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంతో పనిచేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ కూటమి అభ్యర్థులంతా ప్రజాసేవే లక్ష్యంగా పనిచేయాలని సుగవాసి ప్రసాద్ బాబు ఆకాంక్షించారు. రాజంపేట పార్లమెంట్ పరిధిలో విజయం సాధించిన ప్రతి ఒక్కరికీ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.

చారిత్రక విజయాన్ని అందించిన ప్రజలకు కృతజ్ఞతలు



ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

రాజంపేట, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : రాజంపేట మున్సిపల్ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నేతృత్వంలోని కూటమి ఘన విజయం సాధించింది. మొత్తం 32 వార్డులకు గాను మున్సిపల్ చైర్మన్ పదవికి దొంతం గాయత్రి ఇప్పటికే ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, మంగళవారం 17 వార్డులకు జరిగిన ఓట్ల లెక్కింపులో కూటమి అభ్యర్థులు ఆధిక్యత ప్రదర్శించారు. వెలువడిన ఫలితాల్లో టీడీపీ 10 వార్డులు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 4 వార్డులు, బీజేపీ ఒక వార్డు, స్వతంత్ర అభ్యర్థులు రెండు వార్డుల్లో విజయం సాధించారు. దీంతో మొత్తం 32 వార్డుల్లో కూటమి బలం 26 స్థానాలకు చేరింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి విజయోత్సవాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ స్థాయి నుంచి మున్సిపాలిటీగా ఏర్పడిన తర్వాత రాజంపేట పురపాలక సంఘంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగరడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. అభివృద్ధిని ఆకాంక్షిస్తూ చారిత్రాత్మక తీర్పు ఇచ్చిన రాజంపేట పట్టణ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంపై ప్రజలు విశ్వాసం ఉంచి ఈ విజయాన్ని అందించారని అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యంతో నిలిచిపోయిన రాజంపేట అభివృద్ధిని వేగవంతం చేస్తామని, నూతనంగా ఎన్నికైన చైర్మన్, కౌన్సిలర్లతో కలిసి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పౌర సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి రాజంపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతామని హామీ ఇచ్చారు. విజయోత్సవాల్లో భాగంగా కూటమి నాయకులు, కార్యకర్తలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. నాయకులు, కౌన్సిలర్లు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ విజయ ర్యాలీ నిర్వహించారు.

ఏకగ్రీవంగా ఎన్నికైన కౌన్సిలర్లు రంజిత్ రాయల్, ఖాదర్ వలికి ఘన సన్మానం




రాయచోటి, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : రాయచోటి పట్టణంలో కౌన్సిలర్లుగా ఏకగ్రీవంగా ఎన్నికైన టీడీపీ నాయకులు రంజిత్ రాయల్, ఖాదర్ వలికి ఘన స్వాగతం పలికి సన్మానించారు. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో కౌన్సిలర్లుగా ఎన్నికైన వీరికి టీడీపీ నాయకుడు మడితాటి




శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో మైనార్టీ యువకుడు అప్జల్ ఆధ్వర్యంలో యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పూలబుక్కెలు అందించి, బాణసంచా కాల్చుతూ ఘన స్వాగతం పలికారు. అనంతరం భారీ గజమాలలు వేసి, శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు రంజిత్ రాయల్, ఖాదర్ వలి మాట్లాడుతూ రాయుడు కాలనీలోని 22వ వార్డు, 3వ వార్డుల నుంచి కౌన్సిలర్లుగా అవకాశం కల్పించేందుకు సహకరించిన రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి, యువ నాయకుడు మౌర్యారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన నాయకుల ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ వార్డుల అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు. మైనార్టీ యువకుడు అప్జల్ ఆధ్వర్యంలో తమకు ఆత్మీయ స్వాగతం పలికి, భారీగా సన్మాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని టీడీపీ నాయకుడు మడితాటి శ్రీనివాసులు రెడ్డి అన్నారు. యువకుల ఉత్సాహం, అభిమానంతో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.

జనసేన విజయానికి అభినందనలు తెలిపిన టిడిపి నాయకులు



మదనపల్లి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : మదనపల్లి మున్సిపాలిటీలో జనసేన పార్టీ తరఫున 14వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన లక్ష్మి దీపికకు మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే షాజహాన్ బాషా, రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాలివీడు మండలం జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారుల నుంచి డిక్లరేషన్ అందుకున్న లక్ష్మి దీపికను నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ 14వ వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో మరిన్ని విజయాలు సాధించాలని కోరుతూ అభినందించారు. జనసేన అభ్యర్థి విజయం సాధించడంతో కూటమి నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి.



అసర్ల గంగమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు

గాలివీడు, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : గాలివీడు మండలంలో తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రచారానికి రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు, గాలివీడు జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు, చిన్నమండెం జడ్పిటిసి అభ్యర్థి మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా పేరంపల్లె గ్రామంలోని అసర్ల గంగమ్మ అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. గ్రామ ప్రజల సుఖసంతోషాలు, అభివృద్ధి, శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. అనంతరం పేరంపల్లె, గోపనపల్లె గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న గాలివీడు జడ్పీటీసీ ఎన్నికల ప్రచార నిర్వహణ, గ్రామస్థాయిలో నాయకులు, కార్యకర్తల సమన్వయం, ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం తదితర అంశాలపై చర్చించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుస్తూ పార్టీ విధానాలు, కార్యక్రమాలను వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. నవంబర్ 5న జరగనున్న గాలివీడు జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుగవాసి ప్రసాద్ బాబు సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రచారాన్ని విస్తృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు, కార్యకర్తలు వారికి ఘన స్వాగతం పలికి ఎన్నికల ప్రచారానికి పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ, కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నేపథ్యంలో 48 గంటల ముందస్తు ప్రచార నిషేధం అమలు చేయాలి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్

మదనపల్లి, నవంబర్ 3: అన్నమయ్య జిల్లాలో ఈనెల 5న ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు నుంచి ఎన్నికల ప్రచారంపై నిషేధం అమల్లో ఉంటుందని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి నిశాంత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం--1994లోని సెక్షన్ 214 ప్రకారం, పోలింగ్ ముగిసే సమయానికి ముందు 48 గంటల వ్యవధిలో ఎన్నికలకు సంబంధించి ఎలాంటి ప్రచార కార్యక్రమాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఈ నిషేధ కాలంలో ఎన్నికలకు సంబంధించి బహిరంగ సభలు, ర్యాలీలు నిర్వహించడం, ఎన్నికల ప్రచారానికి సంబంధించిన అంశాలను సినిమాటోగ్రఫీ, టెలివిజన్ లేదా ఇతర ప్రసార మాధ్యమాల ద్వారా ప్రదర్శించడం, ఓటర్లను ప్రభావితం చేసే ఎన్నికల అంశాలను ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రచారం చేయడం నిషేధమని తెలిపారు. అలాగే ప్రజలను ఆకర్షించే సంగీత కచేరీలు, నాటక ప్రదర్శనలు లేదా ఇతర వినోద కార్యక్రమాల ద్వారా ఎన్నికల ప్రచారం చేయరాదని పేర్కొన్నారు .ఈ నిబంధనలను ఉల్లంఘించిన వారికి చట్ట ప్రకారం రెండేళ్ల వరకు జైలు శిక్ష లేదా జరిమానా లేదా రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు. రాజ కీయ పార్టీలు, పోటీలో ఉన్న అభ్యర్థులు, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు ఎన్నికల సంఘం నిబంధ నలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో భాగంగా పోలీసు శాఖ అవస రమైన చర్యలు చేపట్టాల న్నారు. స్వేచ్ఛగా, నిష్పక్ష పాతంగా ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

ముక్కావారిపల్లి, తురకపల్లిలో ముక్కా వరలక్ష్మి ఎన్నికల ప్రచారం



ఓబులవారిపల్లి, నవంబర్ 4 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : రైల్వేకోడూరు నియోజకవర్గ పరిధిలోని ఓబులవారిపల్లి మండలం ముక్కావారిపల్లి, తురకపల్లి గ్రామాల్లో టీడీపీ నాయకురాలు, రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్, కుడా చైర్మన్ ముక్కా రూపానంద రెడ్డి సతీమణి ముక్కా వరలక్ష్మి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబులవారిపల్లి మండల జడ్పీటీసీ అభ్యర్థి కవితకు మద్దతుగా గ్రామాల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలిశారు. రానున్న ఎన్నికల్లో కవితకు మద్దతు తెలిపి విజయానికి సహకరించాలని ఓటర్లను కోరారు. గ్రామాల్లో ప్రజలతో మమేకమవుతూ అభ్యర్థి విజయానికి కృషి చేశారు. ఈ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




చిన్నగర్నపల్లిలో కూటమి అభ్యర్థి విజయానికి విస్తృత ప్రచారం

రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం చిన్న నర్సపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం సాయంత్రం ఎంపీపీ మండిపల్లి హరితమ్మ, స్థానిక టీడీపీ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో బోనమల ఖాదరవల్లి, మండల అధ్యక్షుడు మూగి రెడ్డప్ప, రామ్మూర్తి స్వామి తదితరులు గ్రామంలోని ప్రజలను, మహిళలను, యువతను కలుసుకుని కూటమి అభ్యర్థికి మద్దతు ఇవ్వాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, చిన్నమండెం మండల కూటమి జడ్పీటీసీ అభ్యర్థి డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. చిన్నమండెం మండలంలో ఇప్పటికే చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగించడంతో పాటు రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి సాధించేందుకు కూటమి అభ్యర్థికి ప్రజల సహకారం అవసరమని వారు పేర్కొన్నారు. ప్రజల ఆదరణ, పార్టీ కార్యకర్తల ఐక్యతతో కూటమి అభ్యర్థి విజయానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మదనపల్లె మున్సిపాలిటీపై టీడీపీ జెండా..

ఓట్ల మెజార్టీతో శ్రీరామ్ చినబాబు విజయం



మదనపల్లె, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : మదనపల్లె పురపాలక సంఘంపై తెలుగుదేశం పార్టీ జెండా ఎగురవేసింది. మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి శ్రీరామ్ చినబాబు 9,027 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు. ఈ విజయంతో కూటమి శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. ఈ సందర్భంగా మదనపల్లెలోని ఆదిత్య కళాశాల సమీపంలో రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శ్రీరామ్ చినబాబును అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలు చూపుతున్న ఆదరణకు ఈ విజయం నిదర్శనమని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వంపై ప్రజలకు ఉన్న నమ్మకం, అభివృద్ధి పట్ల ప్రజల ఆకాంక్ష ఈ ఫలితంలో ప్రతిబింబించాయని నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మదనపల్లె పట్టణ అభివృద్ధికి నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు సమష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

జడ్పీటీసీ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు మంత్రి మండిపల్లి దిశానిర్దేశం



రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : రానున్న జడ్పీటీసీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పిలుపునిచ్చారు. రాయచోటి--మదనపల్లె రహదారిలోని పీసీఆర్ కళ్యాణ మండపంలో మంగళవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నవంబర్ 5న జరగనున్న గాలివీడు, చిన్నమండెం, సంబేపల్లి మండలాల జడ్పీటీసీ ఎన్నికలపై సమగ్రంగా చర్చించారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేస్తూ క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరువ కావాలని సూచించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల ఆశీస్సులు, కార్యకర్తల కృషితో మూడు మండలాల్లోనూ పార్టీ అభ్యర్థుల విజయానికి సమష్టిగా పనిచేయాలని మంత్రి కోరారు.

ప్రజల ఆశయాల కొనుగుణంగా పనిచేస్తా





ఎంపీపీ.మండిపల్లి హరితమ్మ

రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలంలో ఎంపీపీ మండిపల్లె హరితమ్మ, టీడీపీ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్లూరుకస్పా, కొత్తపల్లి, శ్రీనివాసపురం, నాగిరెడ్డి కాలనీలలో ఇంటింటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకున్నారు. ప్రతి ఇంటి గడపకు చేరుకుని ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలుచోట్ల ప్రజలు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. ప్రజలతో ఉన్న అనుబంధమే తమకు బలమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేయడమే తమ లక్ష్యమని వారు పేర్కొన్నారు. రాష్ట్ర రవాణా, యువ జన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, చిన్నమండెం మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించా లని ఓటర్లను అభ్యర్థించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి, మండల అభివృద్ధికి కటిబడి పనిచేసే నాయకత్వానికి అండగా నిలవాలని కోరా రు. చిన్నమండెం మండల అభివృద్ధే లక్ష్యంగా ప్రజల ఆశీస్సులతో ముం దుకు సాగుతామని వారు తెలిపారు.

వైసీపీ నుంచి టీడీపీలోకి 100 కుటుంబాల చేరిక




రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం మోటకట్ల గ్రామ పరిధిలోని చెరువు కిందపల్లెలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు తమ అనుచరులతో కలిసి తెలుగుదేశం పార్టీలో చేరారు. నేషనల్ స్కూల్ విద్యాసంస్థల అధినేత మహాదేవపల్లి అశోక్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, శివారెడ్డి, వాసుదేవ రెడ్డి, కిషోర్ కుమార్ రెడ్డితో పాటు కేతంరెడ్డిగారిపల్లెకు చెందిన వసంత ప్రతాపరెడ్డి, చరణ్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో సుమారు 100 కుటుంబాలు టీడీపీలో చేరినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పార్టీలో చేరిన వారికి టీడీపీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవం కల్పిస్తూ అందరినీ కలుపుకొని ముందుకు సాగుతామని మంత్రి తెలిపారు. సంబేపల్లి మండలంలో పెద్ద సంఖ్యలో కుటుంబాలు టీడీపీలో చేరడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.

బోనమలలో కూటమి అభ్యర్థి విజయానికి ఎంపీపీ హరితమ్మ ప్రచారం



రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం బోనమల గ్రామంలో ఎంపీపీ మండిపల్లె హరితమ్మ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, చిన్నమండెం మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి డాక్టర్ మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డికి ప్రజల మద్దతు తెలపాలని కోరారు. మండల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వారి ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తామని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాయచోటి మున్సిపల్ చైర్మన్ బోనమల ఖాదరవల్లి, చిన్నమండెం మండల టీడీపీ అధ్యక్షుడు మూగి రెడ్డప్ప పాల్గొని ప్రచారానికి మద్దతు తెలిపారు.

మురుసు తుపాను నేపథ్యంలో ఆర్టీసీ అధికారులతో మంత్రి మండిపల్లి సమీక్ష



అన్నమయ్య జిల్లా : మురుసు తుపాను నేపథ్యంలో ప్రయాణికుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. తుపాను పరిస్థితులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, వాతావరణ పరిస్థితులను ఎప్పట ికప్పుడు పర్యవేక్షిస్తూ బస్సుల రాకపో కలపై నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు, ఈదురుగాలులు వీచే ప్రాంతాల్లో అవసరమైతే బస్సు సర్వీసులను తాత్కాలికంగా నిలిపివేయాలని ఆదేశించారు. ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లపై దృష్టి సారించాలని తెలిపారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఆర్టీసీ డిపోల వారీగా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, ప్రతి డిపోలో అత్యవసర సేవల కోసం ప్రత్యేక సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచిం చారు. రహదారుల పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ సురక్షితమైన మార్గాల్లోనే బస్సులను నడపాలని స్పష్టం చేశారు. తుపాను ప్రభావం తగ్గిన వెంటనే నిలిచిపోయిన బస్సు సర్వీసులను పునరుద్ధరించాలని, ప్రయాణికులకు ముందస్తు సమాచారం అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశించారు.



వైసీపీ నుంచి టీడీపీలో అహమ్మద్ హుసేన్ చేరిక

రాయచోటి టౌన్/సంబేపల్లి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దేవపట్ల గ్రామానికి చెందిన అహమ్మద్ హుసేన్ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన, రాష్ట్ర రవాణా, యువజన, క్రీడాశాఖల మంత్రి మండి పల్లి రాంప్రసాద్‌రెడ్డి నాయకత్వం లో చేపడుతున్న అభివృద్ధి కార్యక్ర మాల పట్ల ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అహమ్మద్ హుసేన్‌కు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమా నికి కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. దేవపట్ల గ్రామానికి చెందిన అహమ్మద్ హుసేన్ టీడీపీలో చేరడంతో స్థానిక ంగా ఈ చేరిక చర్చనీయాంశంగా మారింది.

పాలిమేరపల్లెలో మండిపల్లి రాహుల్ రెడ్డి ప్రచారం




రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం పాలిమేరపల్లెలో జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ టీడీపీ నాయకుడు మండిపల్లి రాహుల్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించి స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని ఓటర్లను కోరారు. చిన్నమండెం మండల అభివృద్ధి కొనసాగాలంటే జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మండిపల్లి లక్ష్మీప్రసాద్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని రాహుల్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి అభ్యర్థి విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

జల్లా వాండ్లపల్లెలో రాహుల్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం



రాయచోటి, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : అన్నమయ్య జిల్లా చిన్నమండెం మండలం దేవుడిపల్లి గ్రామ పరిధిలోని జల్లా వాండ్లపల్లెలో మండిపల్లి రాహుల్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలోని వివిధ వీధుల్లో పర్యటిస్తూ స్థానిక ప్రజలను కలుసుకుని కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. చిన్నమండెం మండలాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు ప్రజల సహకారం అవసరమని పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సోదరుడు, చిన్నమండెం మండల జడ్పీటీసీ కూటమి అభ్యర్థి మండిపల్లె లక్ష్మీ ప్రసాద్ రెడ్డిని సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ ప్రచార కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్ శ్రీరామ్ చినబాబుకు ప్రసాద్ బాబు అభినందనలు



మదనపల్లి టౌన్, నవంబర్ 3 (కలం మనస్సాక్షి ప్రతినిధి) : మదనపల్లి మున్సిపల్ చైర్మన్‌గా ఎన్నికైన శ్రీరామ్ చినబాబుకు రాజంపేట పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, గాలివీడు మండలం జడ్పీటీసీ అభ్యర్థి సుగవాసి ప్రసాద్ బాబు మంగళవారం సాయంత్రం అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్‌గా ఎన్నికైన శ్రీరామ్ చినబాబు నుంచి డిక్లరేషన్ అందుకున్న అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం శ్రీరామ్ చినబాబు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంబరాలు చేసుకు న్నారు. మదనపల్లి మున్సిపాలిటీలో కూటమి సాధించిన విజయంపై నాయ కులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ శ్రీరామ్ చినబాబు ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేయాలని సుగవాసి ప్రసాద్ బాబు ఆకాంక్షించారు.

Editor, Printed, Published and Owned by U.JAMALULLA, DOOR NO: 33/7, NEAR SHIVALAYAM, MASAPET, RAYACHOTY, Annamayya district,(Formally YSR/Kadapa Dist.,),ANDHRA PRADESH - 516270. RNI REG NO:- APTEL/25/A2959.
Printed at. VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, Y.S.R., ANDHRA PRADESH - 516002. Editor: U.JAMALULLA, E-mail: jamalulla786@gmail.com, Cell: +91 9052610210